వార్త

08 Aug 2025 - Page 4

# ఎస్‌బిఐ ద్వారా ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**కుల్కచర్ల, ఆగస్టు 7, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న పలు పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్బిఐ రీజనల్ డైరెక్టర్ చిన్మయి కుమార్, ముత్యాల జ్ఞాన సుప్రబాత్ అన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయి పల్లి గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందించే సేవలు పై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన ద్వారా వార్షిక ప్రీమియం కేవలం 436 రూపాయలు చెల్లించి రెండు లక్షల రూపాయల జీవిత బీమా రక్షణ పొందవచ్చు అని దీనికి కాలపరిమితి 18 సంవత్సరాల ఎండి 50 సంవత్సరాల వరకు ఉంటుందని తెలిపారు. ఇంకా తక్కువ ప్రీమియం కలిగిన సురక్ష బీమా యోజన ద్వారా కేవలం సంవత్సరానికి 20 రూపాయలు చెల్లించి 2 లక్షల రూపాయల బీమా సదుపాయం పొందవచ్చని ఈ పథకానికి 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల లోపు వారు అర్హులని, అటల్ పెన్షన్ యోజన ద్వారా అతి తక్కువ పెట్టుబడితో వృద్ధాప్యంలో అత్యధిక ప్రయోజనాలు పొందడా నికి వీలు కలుగుతుందని ఈ పథకానికి 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల వయసు వరకు అర్హులని వివరించారు. ఇవే కాకుండా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడంలో ఎస్బిఐ ముందుంటుందని గ్రామ గ్రామాన ఎస్బిఐ సేవలు అందుతున్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సతీష్ కుమార్, వినోద్ కుమార్, కస్తూరి, డీజీఎం ఛానల్ మేనేజ్మెంట్ నితిన్ కుమార్, వికారాబాద్ రీజనల్ మేనేజర్ విద్యాధర్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సత్యప్రసాద్, వికారాబాద్ జిల్లా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ భానోత్ యాదగిరి, చీఫ్ మేనేజర్లు మండల మినీ బ్యాంక్ నిర్వాహకులు గ్రామస్తులు పాల్గొన్నారు.




గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్బిఐ అధికారులు.